గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్


# వ్యవసాయ వాతావరణ బులెటిన్

వాతావరణ సూచన : 04-12-2020

చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2020-12-04 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)

| వాతావరణ కారకం | 2020-12-05 | 2020-12-06 | 2020-12-07 | 2020-12-08 | 2020-12-09 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 13.0 | 12.0 | 9.0 | 2.0 | 2.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 26.6 | 26.5 | 27.4 | 27.0 | 28.0 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 20.7 | 21.5 | 20.9 | 19.4 | 18.1 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 96 | 96 | 96 | 96 | 93 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 78 | 80 | 78 | 74 | 58 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 23.4 | 22.6 | 19.5 | 14.8 | 11.9 |
| గాలి దిశ (డిగ్రీ) | 68 | 68 | 68 | 70 | 63 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 7 | 7 | 5 | 5 | 5 |

## వాతావరణ సూచనలు :

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై ఉండి తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 26-28 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రతలు 19-21 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

గత వారం కురిసిన వర్షాలకు శిలీంధ్రపు తెగులు ఆశించకుండా వేరుశనగలో హెక్సాకొనజోల్ 2 మి.లీ. / లీ. నీటికి చొ.న కలిపి పిచికారి చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

పొలాల్లో వున్న అధిక తేమ దృష్ట్యా రైతులు వేరుశనగ 2- 3 రోజులు ఆగి ఆ తరువాత విత్తుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • అధిక వర్షాలకు పొలాలలో నిలిచిన నీటిని వీలయినంత త్వరగా వెలుపలకి పంపాలి. • పక్వ దశ నుంచి కోత దశ వరకు వుండి గత వారం కురిసిన వర్షాలకు అధిక గాలులకు పొలం లో నీరు నిలిచి పొలం పై పడిపోయిన వరి పంటకు 5 శాతం ఉప్పు నీరు ద్రావణాన్ని పిచికారి చేసుకోవాలి. • పొలం నుంచి వెన్నులు తీసి వేసి కళ్ళాలపై కుప్పలు వేసిన తరువాత కూడా 5 శాతం ఉప్పు నీరు ద్రావణాన్ని పిచికారి చేసుకోవాలి. • నారు మడులు పూర్తిగా పొడిచి పొడవకుండా ఉన్నచో నారు మడి నుంచి పూర్తిగా నీటిని వెలుపలకి పంపి సెంటుకు అర కిలో యూరియా చొ.న వెధజల్లుకోవాలి. • ఇంకా 2, 3 రోజులు ఒక మోస్తరు వర్ష సూచన వున్న దృష్ట్యా నారు మడులు / పిలక దశలో వున్న పంట కుళ్ళిపోకుండా బావిస్టిన్ 1 గ్రా./లీ. నీటికి చొ.న పిచికారి చేయాలి. • ప్రధాన వరి పొలాల్లో నీరు వెలుపలకి పంపిన తరువాత పొడి వాతావరణం వున్న రోజున ఎకరాకు 20 కిలోల యూరియ, 10 కిలోల పోటాష్ చొ.న వెదజల్లుకోవాలి. • ప్రస్తుతం కురిసిన వర్షాలకు వరిలో గింజ రంగు మారి నల్ల నొక్కు తెగులు ఆశించే అవకాశం వుంది. వర్షం ఆగిన వెంటనే నివారణగా ప్రోపికొనజోల్ 1 మి.లీ. లీటరు నీటికి చొ.న కలిపి వెన్నులు తాడిచేల పిచికారి చేసుకోవాలి. |
| వేరుశనగ | • ప్రస్తుతం విస్తారంగా కురిసిన వర్షాలకు నేలలో తేమ అధికంగా ఉన్నందున రబీ వేరుశనగ చేపట్టే రైతులు రెండు నుంచి మూడు రోజులు ఆగి ఆ తరువాత వేరుశనగ విత్తుకోవాలి. • వేరుశనగ విత్తే రైతులు తప్పనిసరిగా ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్. 2 మీ.లీ. + 4 మీ.లీ. కిలో విత్తనానికి చొ.న. ఆ తరువాత టేబుకోనజోల్ 1 గ్రా. కిలో విత్తనానికి చొ.న. కలిపి విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి. |
| టమోటా | • ప్రస్తుత వాతావరణం టమాటో పంటలో ముందుగా ఆశించు ఆకు మాడు తెగులుకు అనుకూలం. నివారణగా మాంకోజెబ్ (లేదా) క్లోరోథలోనిల్ 2 గ్రా. (లేదా) ప్రోపికొనజోల్ 1 మి.లీ. లీటరు నీటికి చొ.న 15 రోజుల వ్యవధిలో రెండు లేక మూడు సార్లు పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మామిడి | • గత వారం కురిసిన వర్షాలకు అనేక చోట్ల మామిడి పంటలో పోషక లోపము కనబడే అవకాశం వుంది. నివారణగా రైతులు ఎరువులు వేసుకుని సూక్ష్మ పోషక లోప నివారణగా లీటరు నీటికి 5 గ్రా. జింకు సల్ఫేట్ + 2.5 గ్రా. ఫెర్రస్ సల్ఫేట్ + 2 గ్రా. బోరాక్స్ + 2 గ్రా. కాల్షియమ్ సల్ఫేట్ + 3 గ్రా. మెగ్నిషియం సల్ఫేట్ కలిపి పిచికారి చేసుకోవాలి. |
| బొప్పాయి | • గత వారం కురిసిన వర్షాలకు బొప్పాయిలో వేరుకుళ్ళు తెగులు ఆశించే అవకాశం ఉంది . నివారణగా కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రా. లీటరు నీటికి కలిపి మొక్క మొదళ్ళను తడపాలి. • శిలీంధ్ర తెగుల్ల ఉధృతి పెరగకుండా లీటరు నీటికి 1 గ్రా. కార్బండిజెం చొ.న కలిపి మొక్కలపై పిచికారి చేయాలి. |
| మిరప | • ప్రస్తుతం కురిసిన వర్షాలకు మిరప నారు మడులల్లో నారు కుళ్ళు తెగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా 3 గ్రా. కాపర్ ఆక్సీ క్లోరైడ్ లీటరు నీటితో కలిపి లేదా 1 శాతం బోర్డో మిశ్రమంతో కలిపి పిచికారి చేయాలి. |
| వంకాయలు | వంగలో కొమ్మ మరియు కాయ తొలుచు పురుగు నివారణకు పురుగు సోకిన కొమ్మలను తుంచి దూరంగా పారవేయవలెను. ఫిరమోన్ ట్రాప్స్ ఎకరాకు 8 చొప్పున అమర్చుకోవాలి. పురుగు ఉధృతిని బట్టి నివారణగా స్పైనోసాడ్ 0.3 మి.లీ. (లేక) ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.25గ్రా. (లేక) లార్విన్ 1 గ్రా./లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |